# నాంపల్లిలో అగ్నిప్రమాదం

మెహిదీపట్నం, జూన్ 6: షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఫర్నీచర్ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేసింది. సకాలంలో ఫైరింజన్‌లు వచ్చి మంటలను ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదం గురువారం సాయంత్రం హబీబ్‌నగర్ పీఎస్ పరిధిలోని నాంపల్లి పటేల్‌నగర్ సమీపంలోని సేవక్‌నగర్‌లో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. సేవక్‌నగర్‌లో ఉన్న ఫర్నీచర్ షాపులో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద ఎత్తున ఎగిసి పడుతున్న మంటలతో స్థానికులు ఆందోళనకు గురై.. హబీబ్‌నగర్ పోలీసులకు సమాచారమిచ్చారు. ఇన్‌స్పెక్టర్ రాంబాబు తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని అగ్ని మాపక శాఖ నుంచి ఫైరింజన్‌లను రప్పించారు. ఫైరింజన్ వాటర్ పైపులు వెళ్లేందుకు వీలుగా మార్గం లేకపోవడంతో ఇండ్ల పైనుంచి తీసుకెళ్లి మంటలను ఆర్పివేశారు. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## భార్యపై కత్తితో దాడి చేసిన భర్త

కొండాపూర్, జూన్ 6 : అనుమానంతో కట్టుకున్న భార్యనే కడతేర్చేందుకు కత్తితో దాడి చేశాడు. చందానగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఓల్డ్ ఎంఐజీలో నివాస ముండే తులసి (45)కి కొంత కాలంగా భర్త జగన్నాథంతో విభేదాల రావడంతో దూరంగా ఉంటూ స్థానికంగా కర్రీ పాయింట్ నడుపుతూ, పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్నది. జగన్నాథం తరచూ ఆమె ఉన్న చోటుకు వచ్చి గొడవ పడుతున్నాడు. బుధవారం తులసి కర్రీ పాయింట్ వద్దకు వెళ్లాడు. తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఒక్క సారిగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. గొంతు, ఛాతి, మోచేతులపై కత్తితో పొడిచి హత్య చేసేందుకు యత్నించాడు. తులసి బిగ్గరగా కేకలు వేయడంతో జగన్నాథం అక్కడి నుంచి పారిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే తులసిని స్థానిక దవాఖానకు తరలించి చికిత్స అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సాహితీ ఇన్‌ఫ్రాటెక్ సర్వీసెస్‌పై అధిక కేసులు..

### ఏసీపీ ఉమామహేశ్వర్‌రావుపై ఆరోపణలు

### విచారణ అధికారిగా సీసీఎస్‌లో ఖాతా తెరిచిన ఏసీపీ

నాంపల్లి కోర్టులు, జూన్ 6 (నమస్తే తెలంగాణ): సీసీఎస్, డీడీ ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై అధిక కేసులు నమోదయ్యాయి. ఆ సంస్థపై నమోదైన కేసులన్నింటికీ విచారణ అధికారిగా ఏసీపీ ఉమామహేశ్వర్‌రావు కొనసాగారు. విచారణ అధికారిగా సేకరించిన వివరాలను నిందితుడు వెల్లడించేందుకు నిరాకరించాడని నేరాంగీకార పత్రంలో ఏసీపీ అధికారులు పేర్కొన్నారు. విచారణ అధికారిగా ఉన్న సమయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలు, బాధితులు చేసిన ఫిర్యాదుల గురించి అడిగిన ప్రశ్నలను నిందితుడు తిరస్కరించినట్లు వివరించారు. ఈ కేసు గురించి బ్యాంక్ ఖాతాను సీసీఎస్‌లో ఎందుకు తెరిచారని, ఖాతా తెరిచేందుకు అవలంభించిన న్యాయపరమైన పద్ధతులను తెలపాలని కోరగా.. నిందితుడు మౌనం పాటించాడని వివరించారు. అదేవిధంగా.. ఆదిత్య హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు పంపిన ఈ- మెయిల్ గురించి, జూబ్లీహిల్స్‌లో ఉన్న ఆదిత్య సంస్థలో ఫ్లాట్ బుకింగ్ చేసుకునేందుకు తొలుత రూ.50 లక్షలు చెల్లించి.. ఫ్లాట్‌ను బుక్ చేసుకున్నప్పటికీ మిగతా డబ్బు ఇవ్వలేక రిజిస్ట్రేషన్ పెండింగ్‌లో ఉన్నదని నిందితుడు విచారణలో తెలిపారన్నారు.అందుకోసం ఆదిత్య సంస్థ మెనేజింగ్ డైరెక్టర్‌కు లావాదేవీల పట్ల రాసిన ఉత్తరం గురించి నిందితుడు అంగీకరించడంతో నేరాంగీర పత్రానికి ఆ ఉత్తరాన్ని జతచేసి కోర్టుకు సమర్పించినట్లు ఏసీబీ తెలిపింది. దీంతోపాటు ఇతర లావాదేవీల గురించి అడిగిన ప్రశ్నలకు నిందితుడు సమాధానాలను దాట వేశాడని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని రోడ్డు భద్రత విభాగంలో పనిచేస్తున్న ఎస్సీ సందీప్, నిందితుడికి మధ్య ఉన్న భూముల కొనుగోలు వ్యవహారంపై జరిగిన మెసేజ్‌లు, సాక్ష్యాధారాలను కోర్టుకు అందించామన్నారు. వీరిద్దరి మధ్య కొనసాగిన లావాదేవీల పట్ల ఏసీబీ విచారణకు నిందితుడు సహకరించలేదని, సమాచారం ఇచ్చేందుకు నిరాకరించినట్టు కోర్టుకు తెలిపారు.

### మరో మూడు రోజుల కస్టడీపై నేడు విచారణ..

మరో మూడు రోజుల పాటు కస్టడీకి అప్పగించాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం జడ్జి విచారణ చేపట్టనున్నారు. నిందితుడి తరపు న్యాయవాది కౌంటర్ దాఖలు చేయనున్నారు. అనంతరం వాదనలు కొనసాగనున్నాయి.

## సిగ్నల్ పడుతుందేమోనని..

### ర్యాష్ డ్రైవింగ్‌తో మూడు పల్టీలు కొట్టిన కారు

### నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు

మారేడ్‌పల్లి, జూన్ 6: ట్రాఫిక్ సిగ్నల్ పడుతుందేమోనని భావించి.. మితిమీరిన వేగంతో కారు డ్రైవింగ్ చేసిన ఓ వ్యక్తి సికింద్రాబాద్ క్లబ్ వద్ద మరో కారును ఢీకొట్టాడు. ఆ తర్వాత కారు మూడు పల్టీలు కొట్టి ఆగింది. ఈ ఘటనలో రెండు కార్లు ధ్వంసం కాగా, కారులో ప్రయాణం చేస్తున్న వారు క్షేమంగా బయటపడ్డారు. ఈ ప్రమాదం మారేడ్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ లక్ష్మీనారాయణ కథనం ప్రకారం.. ఈసీఐఎల్ ప్రాంతానికి చెందిన ఎం. నరేశ్ తన కారును డ్రైవింగ్ చేస్తూ బుధవారం మధ్యాహ్నం 1.40 గంటల సమయంలో కార్ఖానా మీదుగా సికింద్రాబాద్ జేబీఎస్ వైపు వెళ్తున్నాడు. సికింద్రాబాద్ క్లబ్ వద్దకు రాగానే ట్రాఫిక్ సిగ్నల్ పడుతుందనే తొందరలో కారు స్పీడ్‌ను పెంచి డ్రైవింగ్ చేశాడు. అదే సమయంలో సికింద్రాబాద్ క్లబ్ నుంచి వస్తున్న ఓ ఇన్నోవా కారు అదే ట్రాఫిక్ కూడలి వద్ద నెమ్మదిగా రోడ్డు దాటుతున్నది. ఈ క్రమంలో నరేశ్ కారు వేగంగా దూసుకొచ్చి ఆ కారును బలంగా ఢీకొని..ఆ తర్వాత మూడు పల్టీలు కొట్టి.. డివైడర్‌ను ఢీకొని రోడ్డుపై బోల్తా పడింది. కియో కారు నడుపుతున్న నరేశ్ తలకు స్వల్పంగా గాయాలయ్యాయి. ఇన్నోవా వాహనంలో ఉన్న వారందరూ క్షేమంగా బయటపడ్డారు. వెంటనే వాహనదారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, కారులో ఉన్న వారిని బయటకు తీశారు. ఈ ప్రమాదంలో రెండు కార్లు ధ్వంసమయ్యాయి. నరేశ్ వేగంగా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తూ తన వాహనాన్ని ఢీకొట్టి డ్యామేజ్ చేశాడంటూ ఇన్నోవా కారు యజమాని సుశీల్ మారేడ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు గురువారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

## డబ్బులు ఇవ్వలేదని.. కత్తితో బెదిరించి దోపిడీ

### నలుగురిపై కేసు నమోదు

బంజారాహిల్స్, జూన్ 6: మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వకపోవడంతో కత్తితో బెదిరించి, దోపిడీకి పాల్పడ్డారు. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని సైదప్ప బస్తీకి చెందిన చంద్రనాయక్ జూబ్లీహిల్స్ క్లబ్‌లో బుధవారం అర్ధరాత్రి డ్యూటీ ముగించుకుని ఇంటికి బయలుదేరాడు. గౌతమ్‌నగర్ కమ్యూనిటీహాల్ సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న చంద్రనాయక్‌ను దుర్గాభవానీనగర్ బస్తీకి చెందిన సత్యానంద్, గణేశ్, స్వామి, శివ అడ్డగించారు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన వద్ద కేవలం రూ.20 మాత్రమే ఉన్నాయంటూ.. ఆ డబ్బులు ఇచ్చేందుకు చంద్రనాయక్ నిరాకరించాడు. దీంతో ఆ యువకులు తమ వద్ద ఉన్న కత్తితో బెదిరించడంతో పాటు డబ్బులు లాక్కున్నారు. ఈ మేరకు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఫిలింనగర్ పోలీసులు నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి

### వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్

సిటీబ్యూరో, జూన్ 6 (నమస్తే తెలంగాణ): ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై నగర పోలీసులు ఐపీసీ, సిటీ పోలీస్ యాక్ట్, మోటరు వాహన చట్టం కింద కేసులు నమోదు చేస్తుంటారు. అలాంటి కేసులు ఎదుర్కొనే వ్యక్తులు కోర్టు ముందు హాజరు కావాల్సి ఉంటుంది. మేజిస్ట్రేట్ ఆ కేసు విషయంలో నిర్ణయం తీసుకుంటారు. ఆయా కేసుల్లో ఎక్కువగా జరిమానాలు విధిస్తుంటారు. ఆ జరిమానాలు కోర్టు సిబ్బందికి నేరుగా కాని, కోర్టు కానిస్టేబుళ్ల సహకారంతో అక్కడే చెల్లిస్తుంటారు. ఈ జరిమానాలు చెల్లించిన తరువాత తప్పకుండా రశీదు తీసుకోవాలని డీసీపీ సూచించారు. అలా కాకుండా ఎవరైనా జరిమానా కంటే ఎక్కువ డబ్బు అడిగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సూచించారు. కోర్టు విధించిన జరిమానా కంటే పోలీసులు కాని, కోర్టు సిబ్బందికి కానీ ఎక్కువ మొత్తం తీసుకుంటే అలాంటి వారిపై బంజారాహిల్స్ (8712660405), జూబ్లీహిల్స్(8712597336), పంజాగుట్ట(8712660406), ఎస్ఆర్‌నగర్ (8712661506) డివిజన్ ఏసీపీలకు, బంజారాహిల్స్(8712660450), మాసబ్ ట్యాంక్(8712661451), జూబ్లీహిల్స్(8712660460), ఫిలింనగర్(8712661492), పంజాగుట్ట(8712660498), మధురానగర్(8712661591), ఎస్ఆర్‌నగర్(8712660499), బోరబండ (8712661431) ఇన్‌స్పెక్టర్లకు ఫిర్యాదు చేయాలని డీసీపీ సూచించారు.

## డిప్లామా కోర్సులకు దరఖాస్తులు

వ్యవసాయ యూనివర్సిటీ, జూన్ 6: రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (సీజేటీఎస్‌ఏయూ) పరిధిలోని వివిధ వ్యవసాయ డిప్లామా కోర్సుల్లో ప్రవేశాలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించారు. ఎస్సెస్సీలో ఉత్తీర్ణులై టీఎస్ పాలిసెట్ పరీక్షలు రాసి ర్యాంకు పొంది ఉండాలని, ఈ కోర్సుల్లో మొత్తం 800 సీట్లకు గానూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో 260, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లో 540 సీట్లు ఉన్నాయని వివరించారు. 60 శాతం సీట్లు రూరల్, 40 శాతం నాన్ రూరల్ కోటాలో భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. రూరల్‌కు 1 నుంచి 10 వరకు నాలుగేండ్లు గ్రామీణ ప్రాంతంలో చదవాలని, రూరల్, నాన్ రూరల్‌కు ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా ఉంటుందని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. పి. రఘురామిరెడ్డి తెలిపారు .ఈ కోర్సులకు ఆన్‌లైన్‌లో ఈ నెల 26 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్ www.pjtsau.edu.in ను సంప్రదించాలని సూచించారు.

## బోరబండలో డ్రగ్స్..!

### మత్తులో గాయపర్చుకున్న మైనర్

### సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో

### ఎలాంటి కేసు నమోదు కాలేదంటున్న పోలీసులు

వెంగళరావునగర్, జూన్ 6: డ్రగ్స్.. మైనర్ల జీవితాలతోనూ చెలగాటమాడుతోంది. రహ్మత్ నగర్ డివిజన్ కార్మిక నగర్‌లో నివాసముండే 17 ఏండ్ల బాలుడు డ్రగ్స్ మత్తులో హల్చల్ చేశాడు. ఆ మత్తులో కత్తితో మెడపై, కుడి చేతిపై తనకు తానే తీవ్రంగా గాయపర్చుకున్నాడు. రాత్రి వేళల్లో ఆ బాలుడు రోడ్డుపై డ్రగ్స్ సేవించి, ఆ మత్తులో కత్తితో తనకు తానే గాయపర్చుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. స్థానికులు ఈ ఘటనను కళ్లారా చూసి గగుర్పాటుకు గురయ్యారు. ఈ ఘటన బోరబండ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. అయితే, ఎలాంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు.

## తాసీల్దార్‌లను తిరిగి పాత జిల్లాలకు పంపించండి

### తెలంగాణ తాసీల్దార్ అసోసియేషన్ విజ్ఞప్తి

సిటీబ్యూరో, జూన్ 6(నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రక్రియలో భాగంగా బదిలీ అయిన తాసీల్దార్‌లను తిరిగి పాత జిల్లాలకు పంపించాలని కోరుతూ చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్‌కు తెలంగాణ తాసీల్దార్ అసోసియేషన్ సభ్యులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. ఒకే జిల్లాలో మూడేండ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తున్నా.. సొంత జిల్లాల్లో విధులు నిర్వర్తిస్తున్న తాసీల్దార్‌లను బదిలీ చేయాల్సిందిగా ఎన్నికల ముందు ఈసీ ఆదేశించినట్టు తెలిపారు. ఈ మేరకు చాలా మంది తాసీల్దార్లు అనేక దూర ప్రాంతాలకు బదిలీ అయ్యారని చెప్పారు. వీరంతా పిల్లల చదువులు, తల్లిదండ్రుల వృద్ధాప్యం, అనారోగ్య సమస్యల కారణంగా కుటుంబాలను తాము పనిచేస్తున్న దూర ప్రాంతాలకు తీసుకెళ్లలేక పోతున్నారని వివరించారు. ప్రస్తుతం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయని, బదిలీ అయిన వారిని తిరిగి పంపించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.రాములు, జనరల్ సెక్రటరీ పాక రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

కొండాపూర్, జూన్ 6: నిర్మాణంలో ఉన్న భవనం పైనుంచి ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి పడి మృతి చెందాడు. ఈ ఘటన చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నల్లగండ్లలో రంజై వైభవ్ నిర్మాణ సంస్థ కొనసాగిస్తున్న భవన నిర్మాణంలో రమేశ్ సింగ్ (40) కూలీగా పనిచేస్తున్నాడు. గురువారం మధ్యాహ్నం భవనం 11వ అంతస్తులో పనులు చేస్తుండగా, ప్రమాదవశాత్తు పైనుంచి పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన రమేశ్ సింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో..

## 27 కిలోల గంజాయి స్వాధీనం

మారేడ్‌పల్లి, జూన్ 6: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో 27 కిలోల ఎండు గంజాయిని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైల్వే డీఎస్పీ ఎస్ ఎన్. జావేద్ కథనం ప్రకారం.. రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం నంబర్- 1లో గురువారం రైల్వే జీఆర్పీ, ఆర్పీఎఫ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఒక ట్రాలీ సూట్ కేస్, ఒకబ్యాగ్ అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే రైల్వే పోలీసులు ఆ బ్యాగ్‌లకు సంబంధించిన వ్యక్తులెవరని ఆరా తీయగా.. అక్కడ ఎవరూ కనిపించలేదు. దీంతో స్థానికంగా ఉన్న ఇద్దరు వ్యక్తుల సమక్షంలో రైల్వే పోలీసులు ఆ బ్యాగ్‌లను ఓపెన్ చేసి చూడగా.. అందులో 17 ప్యాకెట్లలో 27 కిలోల ఎండు గంజాయి నింపి ఉంది. రూ. 6,75,000 విలువజేసే ఆ గంజాయిని స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


SRI SAI VIGNAN BHARATI
JR. & DEGREE COLLEGE FOR WOMEN
Padmarao Nagar - Secunderabad. Ph:040-42621395/ 42620754
B.Com. E/M DEGREE: (Regular- 12,000/- , Computers/ Applications -15,000/-
B.Sc. (M.S.Cs.) - 15,000/-
Inter MPC, BiPC, MEC, CEC
ADMISSIONS ARE OPEN
The End of Education is Character - Baba



**PUBLIC CAUTION NOTICE**

The General Public are hereby informed and cautioned through this notice that, Our Clients 1) Mr. Mohd. Mushtaq, 2) Mr. Mohd. Imtiaz, and others who all are Residents of Hyderabad City, Telangana State, have entered into the Development Agreement Cum Irrevocable General Power of Attorney, Registered vide Document No. 3227/2021, Dated 30-04-2021, Registered on 10-05-2021 at the office of Joint Sub-Registrar-1, Banjara Hills (R.O.) with **M/s. SANALI HOUSING PROJECTS PVT. LTD.," Represented by its Directors 1) Mr. Ali Mohammed Haq, 2) Mr. Amir Mohammed Haq, 3) Mr. Noor Haq, R/o. Banjara Hills, Hyd.,** in respect of Property bearing Municipal Nos. 8-1-332/3/12, and 8-1-332/3/12/A, situated at Aziz Bagh Colony, Tolichowki, Shaikpet Mandal, Hyderabad City, T.S., Comprising of 2986.11 Square Yards / 2496.75 Square Meters, hereinafter be referred as **"Scheduled Property".** The 'Scheduled Property', was entrusted with an objective for development and to develop into 'A Grade Residential Cum Commercial Building', only after procuring all statutory approvals by the Developer i.e., "Sanali..." from various Government Agencies. Our clients have come to know that **M/s. SANALI HOUSING PROJECTS PVT. LTD.,",** illegally develop the "Scheduled Property", without availing any permission/s from GHMC authorities & other statutory departments and have illegally excavated the 'Scheduled Property' and Commissioner, GHMC rejected the building application for construction vide rejection letter Dt. 16-05-2024. Our clients have initiated the legal process to terminate the Development Agreement Dated 30-04-2021 with M/s. Sanali...", and thereby filing Civil Suit in O.S.No. 224 of 2024 on the file of Hon'ble XXV ACJ, CCC, Hyderabad, seeking for cancellation of development agreement and for other reliefs, as same is pending.

In the above circumstances, on behalf of our clients, we hereby inform and caution the Public at large by this Public Caution Notice to not enter into any transaction/s, agreement/s, transfer, or any understanding whatsoever of nature in respect of the Scheduled Property or any part thereof with **M/s. SANALI HOUSING PROJECTS PVT. LTD.",** termed the 'Scheduled Property' project as **"Sanali Pinnacle" or any other name, vide** and posted advertisements on social media i.e., Google, etc... the same is carried out merely to mislead the General Public by projecting themselves as "Genuine Developers" and even failed to get permission from RERA i.e., Real Estate Regulatory Authority. Despite this Caution Notice, if anybody enters into any such transaction/s whatsoever of nature with **M/s. SANALI HOUSING PROJECTS PVT. LTD.,",** the same shall not be binding on our clients and/or on the scheduled property and the same will be treated as illegal and shall be doing so at its own risk as to the costs and consequences. If any body already contracted with **M/s. SANALI HOUSING PROJECTS PVT. LTD.,"** the same are requested to contact the undersigned to initiate Criminal and Civil actions.

**A to Z and Associates**
**KHAJA AIJAZUDDIN, C.KUMAR,** Advocates
Office Space No. 404, 4th Floor, Mogul's Court, # 5-9-60, Basheer Bagh, Hyderabad-1, **Ph: 9391312643,** atozadvocates@gmail.com



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | తార్నాక శాఖ | చిరునామా: డి.నం. 12-13-1237, మౌలాలి రోడ్డు, తార్నాక సికింద్రాబాద్-500017. ఫోన్: నం. 040-23468638

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

Ref: 05781/REC/02/2024-25 తేది: 27-05-2024 ప్రదేశం: తార్నాక

వీరికి: 1 (ఎ) M/s. ఆర్కిడ్ ఇన్‌ఫ్రాటెక్, ఇ.నం. 1-3-61, ఫ్లాట్ నం. S4, 2వ అంతస్తు, వెంకటాద్రి ఎన్‌క్లేవ్, స్ట్రీట్ నం.6, హబ్సిగూడ, తెలంగాణ-500007. 1(బి) శ్రీ భగవంత్ రెడ్డి, ఇ.నం. 1-3/13/G2, వినూత్న క్రెస్ట్, విక్రంపురి కాలనీ, స్ట్రీట్ నం. 4, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 1(సి) శ్రీ మెట్టు మోహన్ రెడ్డి, ఇ.నం. 1-63/1, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508120. 1(డి) శ్రీ పన్నాల ప్రతాప్ రెడ్డి, ఇ.నం. 2-53, అవుషాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-501301. 1(ఇ) శ్రీ మెట్టు దిలీప్ రెడ్డి, ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 1(ఎఫ్) శ్రీమతి మెట్టు ఇందిర, ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి, భువనగిరి, తెలంగాణ-508126. 2(ఎ) శ్రీ భగవంత్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-3/13/G2, వినూత్న క్రెస్ట్, విక్రంపురి కాలనీ, స్ట్రీట్ నం. 4, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 2(బి) శ్రీ మెట్టు మోహన్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-63/1, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 2(సి) శ్రీ పన్నాల ప్రతాప్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 2-53, అవుషాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-501301. 2(డి) శ్రీ మెట్టు దిలీప్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 2(ఇ) శ్రీ మెట్టు ఇందిర (హామీదారు), ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. సర్/మేడమ్,

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీస్.**

ఇందులో చిరునామాదారు నం.1 అయిన మీరు మా తార్నాక శాఖ నుండి దిగువ రుణసదుపాయాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు/వాయిదా/వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున, ఇనికం రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి, మీ ఖాతా/లు 25-05-2024 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది/వి. మీ ఖాతా/లలో 27-05-2024 నాటి మొత్తం రూ. 2,35,10,145.07 (రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల పది వేల నూట నలభై ఐదు రూపాయలు ఏడు పైసలు మాత్రమే)లు బకాయిగా ఉన్నది. పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి నం.1 అయిన మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయం రకం | NPA తేది అనగా 25-05-2024 నాటికి బకాయి మొత్తం | 27-05-2024 వరకు వర్తించని వడ్డీ | అపరాధ వడ్డీ (బారు వడ్డీ) | బ్యాంక్‌కు చెల్లించాల్సిన వ్యయం/ చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|
| OCCGN-057813100000159 | 2,00,41,867.48 | 2,26,030.00 | 0.00 | 0.00 | 2,02,67,897.48 |
| GCLE1-057816990000105 | 19,62,519.00 | 5,352.00 | 0.00 | 0.00 | 19,67,871.00 |
| UGECL-057830100078017 | 12,66,477.59 | 7,899.00 | 0.00 | 0.00 | 12,74,376.59 |
| మొత్తం బకాయిలు | | | | | 2,35,10,145.07 |

బ్యాంక్‌కు బకాయిగా మారవచ్చు. సొమ్ము బకాయి లేదా సొమ్ము తిరిగి చెల్లింపునకు భద్రత కల్పించేందుకుగాను, శ్రీ భగవంత్ రెడ్డి, శ్రీ మెట్టు మోహన్ రెడ్డి, శ్రీ పన్నాల ప్రతాప్ రెడ్డి, మెట్టు దిలీప్ రెడ్డి మరియు శ్రీమతి మెట్టు ఇందిర గార్లు ఇందులో దిగువ వివరించిన స్థిరాస్తిని తనఖా రూపంలో భద్రత ప్రయోజనం కల్పించి 28-04-2023న డాక్యుమెంట్లు వ్రాసి ఇచ్చినారు.

1. శ్రీ కందాడి భగవంత్ రెడ్డికి చెందిన, తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి-భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలం, నెమరగోముల గ్రామం వద్ద గల సర్వే నం. 85లోని ఎ. 3.20 గుంటల వ్యవసాయేతర భూమి గల భూమి యావత్తు. **సరిహద్దులు** (డాక్యుమెంటు నం. 15195/2006, తేది: 26-12-2006 ప్రకారం): ఉత్తరం: సర్వే నం. 84లోని ప్రసాద్ భూమి, దక్షిణం: భాస్కర్ రెడ్డి భూమి మరియు రోడ్డు, తూర్పు: సర్వే నం. 83, పశ్చిమం: విక్రయదారు భూమి.

2. ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధులలోని, శ్రీమతి ఇందిర భర్త ఎం. శ్రీనివాస రెడ్డి పేరున ఉన్న 1045 చ.అ. ప్లింత్ ఏరియా, 527.00 చ.గజాల మొత్తంలో 29.27 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమి, కమ్యూనిటీ హాల్ ఎదురుగా, బుద్ధనగర్ లేన్‌లో గల, తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం & మున్సిపాలిటీ, సర్వే నం. 46, 47 & 48లోని ''మణి హోమ్స్'', గ్రౌండ్ ఫ్లోర్, ఇ.నం. 1-125, రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. G-2, **సరిహద్దులు (డాక్యుమెంటు నం. 9564/2008 ప్రకారం): అపార్ట్‌మెంట్:** ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం. 661లోని పొరుగువారి ఇల్లు, పశ్చిమం: ఫ్లాట్ నం. 655లోని పొరుగువారి ఇల్లు, తూర్పు: ఫ్లాట్ నం. 657లోని పొరుగువారి ఇల్లు. ఫ్లాట్: ఉత్తరం: ఖాళీ & బాల్కనీ, దక్షిణం: మెట్లు & బాల్కనీ, పశ్చిమం: ఖాళీ, తూర్పు: 4' వెడల్పు కారిడార్.

3. ఎస్ఆర్ఓ ఉప్పల్ పరిధులలోని, శ్రీమతి ఇందిర భర్త ఎం. శ్రీనివాస రెడ్డి పేరున ఉన్న 1045 చ.అ. ప్లింత్ ఏరియా, 527.00 చ.గజాల మొత్తంలో 29.27 చ.గజాల విస్తీర్ణపు అవిభాజ్య వాటా భూమి, కమ్యూనిటీ హాల్ ఎదురుగా, బుద్ధనగర్ లేన్‌లో గల, తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం & మున్సిపాలిటీ, సర్వే నం. 46, 47 & 48లోని ''మణి హోమ్స్'', 2వ ఫ్లోర్, ఇ.నం. 1-125, రెసిడెన్షియల్ ఫ్లాట్ నం. G-2 యావత్తు. **సరిహద్దులు (డాక్యుమెంటు నం. 9564/2008 తేది: 21-10-2008 ప్రకారం): సరిహద్దులు అపార్ట్‌మెం